"మధురమైన పిల్లలూ - ఈ బ్రహ్మా సద్గురువు యొక్క దర్బారు, ఈ భృకుటిలో సద్గురువు విరాజమానమై ఉన్నారు, వారే పిల్లలైన మీ సద్గతిని చేస్తారు"

ప్రశ్న:- తండ్రి తమ పిల్లలను ఏ బానిసత్వము నుండి విడిపించేందుకు వచ్చారు?

జవాబు:- ఈ సమయంలో పిల్లలందరూ ప్రకృతి మరియు మాయకు బానిసలుగా అయిపోయారు. తండ్రి ఇప్పుడు ఈ బానిసత్వము నుండి విడిపిస్తారు. ఇప్పుడు మాయ మరియు ప్రకృతి రెండూ విసిగిస్తాయి. ఒకసారి తుఫానులు మరోసారి కరువు-కాటకాలు. ఆ తర్వాత మీరు ఎటువంటి యజమానులుగా అవుతారంటే మొత్తం ప్రకృతి అంతా మీకు దాసిగా ఉంటుంది. మాయ యొక్క దాడి కూడా జరుగదు.

ఓం శాంతి. మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలు అర్థం చేసుకున్నారు - వీరు సుప్రీమ్ తండ్రి కూడా మరియు సుప్రీమ్ శిక్షకుడు కూడా. వారు విశ్వము యొక్క ఆదిమధ్యాంతాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు, అలాగే వారు సుప్రీమ్ గురువు కూడా. ఇది సద్గురువు యొక్క దర్బారు. దర్బారు ఉంటుంది కదా, గురువుల యొక్క దర్బారు. అది కేవలం గురువు యొక్క దర్బారు, సద్గురువుది కాదు. శ్రీశ్రీ 108 అని పిలిపించుకుంటారు కానీ సద్గురువు అని వ్రాసి ఉండదు. వారు కేవలం గురువు అని మాత్రమే అంటారు. వీరు సద్గురువు. మొదట తండ్రి, తర్వాత టీచర్, ఆ తర్వాత సద్గురువు. సద్గురువే సద్గతిని ఇస్తారు. సత్య- త్రేతాయుగాలలో గురువులు ఉండరు ఎందుకంటే అందరూ సద్గతిలో ఉంటారు. ఒక్క సద్గురువు లభించడంతో ఇక మిగిలిన గురువులందరి పేర్లు సమాప్తమైపోతాయి. ఈ సుప్రీమ్ గురువు, గురువులందరికీ గురువు. ఎలాగైతే పతులకే పతి అని అంటారు కదా. అందరికన్నా ఉన్నతమైనవారు అయిన కారణంగా ఇలా అంటారు. మీరు సుప్రీమ్ తండ్రి వద్ద కూర్చుని ఉన్నారు - ఎందుకు? అనంతమైన వారసత్వాన్ని తీసుకునేందుకు. ఇది అనంతమైన వారసత్వము. వీరు తండ్రి కూడా, అలాగే శిక్షకుడు కూడా. ఈ వారసత్వము కొత్త ప్రపంచమైన అమరలోకము కొరకు, నిర్వికారీ ప్రపంచము కొరకు. నిర్వికారీ ప్రపంచము అని కొత్త ప్రపంచాన్ని, వికారీ ప్రపంచము అని పాత ప్రపంచాన్ని అంటారు. సత్యయుగాన్ని శివాలయము అని అంటారు ఎందుకంటే అది శివబాబా ద్వారా స్థాపన చేయబడింది. వికారీ ప్రపంచము రావణుడు స్థాపన చేసినది. ఇప్పుడు మీరు సద్గురువు యొక్క దర్బారులో కూర్చుని ఉన్నారు. ఇది కేవలం పిల్లలైన మీకే తెలుసు. తండ్రే శాంతిసాగరుడు. ఆ తండ్రి ఎప్పుడైతే వస్తారో, అప్పుడే శాంతి యొక్క వారసత్వాన్ని ఇస్తారు, మార్గాన్ని తెలియజేస్తారు. అంతేకానీ అడవులలో శాంతి ఎక్కడ నుండి లభిస్తుంది, అందుకే రాణి యొక్క కంఠహారాన్ని ఉదాహరణగా చూపిస్తారు. శాంతి అనేది ఆత్మ యొక్క కంఠహారము, మళ్ళీ ఎప్పుడైతే రావణ రాజ్యం వస్తుందో, అప్పుడు అశాంతి ఏర్పడుతుంది. దానిని సుఖధామము-శాంతిధామము అని అంటారు. అక్కడ దుఃఖము యొక్క విషయమేమీ ఉండదు. మహిమ కూడా ఎల్లప్పుడూ సద్గురువుకే చేస్తారు. గురువు యొక్క మహిమను ఎప్పుడూ విని ఉండరు. జ్ఞానసాగరుడు ఆ ఒక్క తండ్రే. ఈ విధంగా ఎప్పుడైనా గురువు యొక్క మహిమను విన్నారా? లేదు. ఆ గురువులు జగత్తుకు పతిత-పావనులుగా కాలేరు. ఆ విధంగా ఒక్క నిరాకారుడైన, అనంతమైన గొప్ప బాబానే అనడం జరుగుతుంది.

ఇప్పుడు మీరు సంగమయుగములో నిలబడి ఉన్నారు. ఒక వైపు పతిత పాత ప్రపంచము, ఇంకొక వైపు పావన కొత్త ప్రపంచము ఉంది. పతిత ప్రపంచములో గురువులైతే ఎంతోమంది ఉన్నారు. ఇంతకుముందు మీకు ఈ సంగమయుగము గురించి తెలియదు. ఇప్పుడు తండ్రి అర్థం చేయించారు - ఇది పురుషోత్తమ సంగమయుగము. దీని తర్వాత మళ్ళీ సత్యయుగము రానున్నది, చక్రము తిరుగుతూ ఉంటుంది. ఇది బుద్ధిలో గుర్తుండాలి. మనమందరమూ పరస్పరం సోదరులము కావున అనంతమైన తండ్రి నుండి వారసత్వము తప్పకుండా లభిస్తుంది. ఇది ఎవ్వరికీ తెలియదు. ఎంత గొప్ప-గొప్ప పదవులలో ఉన్న మనుష్యులు ఉన్నారు, కానీ వారికేమి తెలియదు. తండ్రి అంటారు - నేను మీ అందరి సద్గతినీ చేస్తాను. ఇప్పుడు మీరు వివేకవంతులుగా అయ్యారు. ఇంతకుముందైతే అసలేమీ తెలియదు. ఈ దేవతల ఎదురుగా వెళ్ళి - మేము వివేకహీనులము, మాలో ఏ గుణాలు లేవు, మీరు దయ చూపించండి అని అనేవారు. ఇప్పుడు ఈ దేవతల చిత్రాలు ఏమైనా దయ చూపిస్తాయా? దయార్ద్రహృదయులు ఎవరు అనేది తెలియనే తెలియదు. ఓ గాడ్ ఫాదర్, దయ చూపించండి అని అంటారు కూడా. ఏదైనా దుఃఖం కలిగించే విషయము వచ్చినప్పుడు తండ్రిని తప్పకుండా గుర్తు చేస్తారు. ఇప్పుడు మీరు ఆ విధంగా అనరు. తండ్రి అయితే విచిత్రుడు. వారు ఎదురుగా కూర్చున్నారు, అందుకే వారు నమస్కరిస్తారు. మీరందరూ చిత్రధారులు. నేను విచిత్రుడను. నేను ఎప్పుడూ

చిత్రాన్ని ధారణ చేయను. నా చిత్రానికి ఏదైనా పేరు చెప్పండి. కేవలం శివబాబా అనే అంటారు. నేను ఈ శరీరాన్ని అప్పుగా తీసుకున్నాను. అది కూడా అత్యంత పాత చెప్పు. వారిలోకే నేను వచ్చి ప్రవేశిస్తాను. ఈ శరీరము యొక్క మహిమ అనేది ఎక్కడ చేస్తారు. ఇదైతే పాత శరీరము. దత్తత తీసుకున్నారు కాబట్టి మహిమను చేస్తారా ఏమిటి? కాదు. ఏమని అర్థం చేయిస్తారంటే - ఒకప్పుడు ఇలా ఉండేవారు, ఇప్పుడు మళ్ళీ నా ద్వారా తెల్లగా అవుతారు. ఇప్పుడు తండ్రి అంటారు - నేను ఏదైతే వినిపిస్తానో, దానిని నిర్ణయించుకోండి, ఒకవేళ నేను రైట్ అయితే సరైనదానినే స్మృతి చేయండి. వారు చెప్పేది వినండి, అధర్మయుక్తమైనవి వినినే వినకండి. వాటిని చెడు విషయాలు అని అంటారు. చెడు మాట్లాడకండి, చెడు చూడకండి... ఈ కనులతో ఏవైతే చూస్తారో వాటిని మర్చిపోండి. ఇప్పుడైతే మన ఇంటికి వెళ్ళాలి, మళ్ళీ తిరిగి మన సుఖధామములోకి వస్తాము. ఇక మిగిలినవారంతా మరణించి ఉన్నట్లు, తాత్కాలికంగా ఉన్నారు. ఈ పాత శరీరాలు ఉండవు, ఈ ప్రపంచము ఉండదు. మనం కొత్త ప్రపంచం కొరకు పురుషార్థం చేస్తున్నాము. మళ్ళీ ప్రపంచము యొక్క చరిత్ర-భౌగోళాలు రిపీట్ అవుతాయి. మీరు మీ రాజ్యభాగ్యాన్ని తీసుకుంటున్నారు. కల్పకల్పమూ రాజ్యభాగ్యాన్ని ఇచ్చేందుకు తండ్రి వస్తారని మీకు తెలుసు. మీరు కూడా అంటారు - బాబా, కల్పక్రితం కూడా కలిసాము, వారసత్వాన్ని తీసుకున్నాము, నరుడి నుండి నారాయణుడిగా అయ్యాము. మిగిలినవారంతా ఒకే విధమైన పదవినైతే పొందలేరు. నంబరువారుగా ఉంటారు. ఇది స్పిరిచ్యువల్ యూనివర్సిటీ (ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయము). చదివించేవారు ఆత్మిక తండ్రి, పిల్లలు కూడా చదివిస్తారు. ఎవరైనా ప్రిన్సిపల్ కొడుకు ఉంటే, అతడు కూడా సర్వీస్ లో నిమగ్నమైపోతాడు. అతని పత్ని కూడా చదివించడం మొదలుపెడతారు. కూతురు కూడా మంచి రీతిలో చదువుకొని ఉంటే చదివించగలరు. కానీ ఆమె మరొక ఇంటికి వెళ్ళిపోతారు. ఇక్కడ కుమార్తెలు ఉద్యోగం చేసే నియమం లేదు. కొత్త ప్రపంచములో పదవిని పొందడానికి ఆధారమంతా ఈ చదువుపై ఉంది. ఈ విషయాల గురించి ప్రపంచానికి తెలియదు. భగవానువాచ, ఓ పిల్లలూ, నేను మిమ్మల్ని రాజులకే రాజులుగా తయారుచేస్తాను అని వ్రాయబడి ఉంది. దేవీల చిత్రాలను తయారుచేసినట్లు మోడల్ ను ఏమైనా తయారుచేస్తానా. మీరు చదువుకొని ఆ పదవిని పొందుతారు. వారైతే పూజ కొరకు మట్టితో చిత్రాలను తయారుచేస్తారు. ఇక్కడైతే ఆత్మ చదువుకుంటుంది. మీరు సంస్కారాలను తీసుకువెళ్తారు, వెళ్ళి అక్కడ కొత్త ప్రపంచములో శరీరాలను తీసుకుంటారు. ప్రపంచము సమాప్తమవ్వదు. కేవలం కాలం మారుతుంది - స్వర్ణిమ యుగము, వెండి యుగము, రాగి యుగము, ఇనుప యుగము. 16 కళల నుండి 14 కళలు అవుతాయి. ప్రపంచమైతే అలాగే నడుస్తూ ఉంటుంది, కొత్తది నుండి పాతదిగా అవుతుంది. తండ్రి మిమ్మల్ని ఈ చదువు ద్వారా రాజులకే రాజులుగా తయారుచేస్తారు. ఇంకెవ్వరికీ ఈ విధంగా చదివించే అంతటి శక్తి లేదు. మీరు ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. అలా చదువుతూ-చదువుతూ మాయ తనవారిగా చేసుకుంటుంది. అయినా కూడా ఎవరు ఎంతెంతగా చదువుకున్నారో, దాని అనుసారంగా వారు స్వర్గములోకి తప్పకుండా వస్తారు. సంపాదన ఎక్కడికీ పోదు. అవినాశీ జ్ఞానము వినాశనము అవ్వదు. మున్ముందు వస్తారు, ఎక్కడికి వెళ్తారు. ఒకే దుకాణము ఉంది కదా. వస్తూ ఉంటారు. మనుష్యులు స్మశానానికి వెళ్ళినప్పుడు ఎంతో వైరాగ్యము కలుగుతుంది. ఈ శరీరాన్ని ఇలా వదలాలి, మరి మేము పాపం ఎందుకు చేయాలి. పాపాలు చేస్తూ-చేస్తూ మేము ఇలాగే మరణిస్తాము! ఇటువంటి ఆలోచనలు వస్తాయి. దానిని స్మశాన వైరాగ్యము అని అంటారు. వెళ్ళి ఇంకొక శరీరము తీసుకుంటామని కూడా భావిస్తారు. కానీ జ్ఞానమైతే లేదు కదా. ఇక్కడైతే పిల్లలైన మీకు అర్థం చేయించడం జరుగుతుంది, ఈ సమయంలో మీరు విశేషంగా మరణించడానికే ఏర్పాట్లు చేస్తున్నారు ఎందుకంటే ఇక్కడైతే మీరు తాత్కాలికంగా ఉన్నారు, పాత శరీరాన్ని వదిలి మళ్ళీ కొత్త ప్రపంచములోకి వెళ్తారు.

తండ్రి అంటారు - పిల్లలూ, మీరు నన్ను ఎంతగా స్మృతి చేస్తే, అంతగా పాపాలు తొలగిపోతూ ఉంటాయి. ఇది ఎంతో సహజమైనది, అలాగే కష్టతరమైనది కూడా. పిల్లలు ఎప్పుడైతే పురుషార్థం చేయడం మొదలుపెడతారో, అప్పుడు - మాయ యొక్క పెద్ద యుద్ధం ఉందని భావిస్తారు. తండ్రి అంటారు - ఇది సహజమే కానీ మాయ దీపాన్నే ఆర్పివేస్తుంది. గులేబకావళి కథ కూడా ఉంది కదా. మాయా పిల్లి దీపాన్ని ఆర్పివేస్తుంది. ఇక్కడ అందరూ మాయకు బానిసలుగా ఉన్నారు, ఆ తర్వాత మీరు మాయను దాసిగా చేసుకుంటారు. మొత్తం ప్రకృతి అంతా మీ అదుపులో ఉంటుంది. ఎటువంటి తుఫానులూ ఉండవు, కరువు-కాటకాలు ఉండవు. ప్రకృతిని దాసిగా చేసుకోవాలి. అక్కడ ఎప్పుడూ మాయ దాడి జరుగదు. ఇప్పుడు అది ఎంతగా విసిగిస్తుంది. నేను మీ సేవకుడను... అన్న గాయనము కూడా ఉంది కదా. మాయ ఏమో - నీవు నా దాసివి అని అంటుంది. తండ్రి అంటారు - ఇప్పుడు నేను మిమ్మల్ని బానిసత్వము నుండి విడిపించడానికి వచ్చాను. మీరు యజమానులుగా అవుతారు, మాయ దాసిగా అవుతుంది. ఏ మాత్రము ఇబ్బంది ఉండదు. ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. బాబా, మాయ చాలా విసిగిస్తుంది అని మీరు అంటారు. అలా ఎందుకు చేయదు. దీనిని యుద్ధ మైదానము అని అంటారు. మాయను బానిసగా చేసుకునేందుకు మీరు ప్రయత్నిస్తారు కావున

మాయ కూడా మిమ్మల్ని వెంటాడుతుంది. ఎంతగా విసిగిస్తుంది. ఎంతమందిని ఓడిస్తుంది. కొందరినైతే పూర్తిగా తినేస్తుంది, మింగేస్తుంది. అయితే స్వర్గాధిపతులుగా అవుతారు కానీ మాయ అయితే తింటూ ఉంటుంది. దాని కడుపులో పడినట్లు అవుతుంది. కేవలం తోక మాత్రమే బయట ఉంది, మిగిలినదంతా దాని లోపల ఉంది, దానిని ఊబి అని కూడా అంటారు. ఎంతమంది పిల్లలు ఊబిలో చిక్కుకుని ఉన్నారు. కొద్దిగా కూడా స్మృతి చేయలేరు! ఏ విధంగా తాబేలు, భ్రమరి ఉదాహరణ ఉంది, అలాగే మీరు కూడా పురుగులను భూ-భూ చేస్తూ ఎలా ఉన్నవారిని ఎలా తయారుచేయగలరు. పూర్తిగా స్వర్గపు దేవకన్యలుగా తయారుచేయగలరు. సన్యాసులు భ్రమరము యొక్క ఉదాహరణ ఇస్తారు కానీ వారేమీ భూ-భూ చేసి ఏమైనా మారుస్తారా. సంగమయుగములోనే మార్పు జరుగుతుంది. ఇప్పుడిది సంగమయుగము. మీరు శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అయ్యారు కావున వికారీ మనుష్యులు ఎవరైతే ఉన్నారో వారిని మీరు తీసుకువస్తారు. పురుగులలో కూడా కొన్ని భ్రమరము వలె అవుతాయి, కొని కుళ్ళిపోతాయి, కొన్ని అలా మారకుండానే మిగిలిపోతాయి. బాబా అయితే ఇవి ఎన్నో చూసారు. ఇక్కడ కూడా కొందరు బాగా చదువుతారు, జ్ఞానపు రెక్కలు వస్తాయి. కొందరినైతే మాయ సగంలోనే పట్టుకుంటుంది కావున అపరిపక్వంగానే ఉండిపోతారు. ఈ ఉదాహరణ కూడా ఈ సమయానికి చెందినదే. భ్రమరము పురుగులను తీసుకొచ్చి తన సమానముగా చేయడమనేది ఆశ్చర్యమే కదా. తన సమానముగా తయారుచేసేది ఇది ఒక్కటే. ఇంకొకటి సర్పము ఉదాహరణ ఉంది. సత్యయుగములో ఒక శరీరాన్ని వదిలి ఇంకొకదానిని తీసుకుంటారు. ఇప్పుడిక శరీరాన్ని వదలనున్నాము అన్నది వెంటనే సాక్షాత్కారమవుతుంది. ఆత్మ బయటకొచ్చి ఇంకొక గర్భమహలులో కూర్చుంటుంది. గర్భమహలులో కూర్చునేవారు అని, అందులో నుండి బయటకు రావడానికి వారికి మనసు కలగడం లేదని ఒక ఉదాహరణను కూడా చెప్తారు. అయినా కానీ బయటకైతే తప్పకుండా రావాల్సిందే. ఇప్పుడు పిల్లలైన మీరు సంగమయుగములో ఉన్నారు. జ్ఞానం ద్వారా ఈ విధంగా పురుషోత్తములుగా అవుతారు. భక్తినైతే జన్మ-జన్మాంతరాలూ చేసారు. మరి ఎవరైతే ఎక్కువగా భక్తి చేసారో, వారే వచ్చి నంబరువారు పురుషార్థానుసారముగా పదవిని పొందుతారు. ఇప్పుడు మీ బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా ఉంది. ఇకపోతే శాస్త్రాల జ్ఞానము జ్ఞానమేమీ కాదు. అది భక్తి, దానితో సద్గతి ఏమీ లభించదు. సద్గతి అనగా తిరిగి ఇంటికి వెళ్ళడము. ఇంటికి ఎవరూ వెళ్ళరు. తండ్రి స్వయం అంటారు - నన్ను ఎవరూ కలుసుకోరు. చదివించేవారు, తోడుగా తీసుకువెళ్ళేవారు కూడా కావాలి కదా. తండ్రికి ఎన్ని ఆలోచనలు నడుస్తాయి. 5000 సంవత్సరాలలో తండ్రి ఒక్కసారే వచ్చి చదివిస్తారు. మనము ఆత్మలము అన్నది మీరు ఘడియ-ఘడియ మర్చిపోతారు. ఆత్మలైన మనల్ని తండ్రి చదివించడానికి వచ్చారు అని పూర్తిగా పక్కా చేసుకోండి. దీనిని ఆధ్యాత్మిక జ్ఞానము అని అంటారు. సుప్రీమ్ ఆత్మ ఆత్మలైన మనకు జ్ఞానాన్ని ఇస్తారు. సంస్కారాలు కూడా ఆత్మలోనే ఉంటాయి. శరీరమైతే అంతమైపోతుంది. ఆత్మ అవినాశీ.

ఈ బ్రహ్మ భృకుటి సద్గురువు యొక్క దర్బారు. ఇక్కడ ఇది ఈ ఆత్మ యొక్క దర్బారు కూడా. అలాగే సద్గురువు కూడా వచ్చి వీరిలోకి ప్రవేశించారు. వీరిని రథము అని కూడా అంటారు, దర్బారు అని కూడా అంటారు. పిల్లలైన మీరు శ్రీమతం అనుసారంగా స్వర్గ ద్వారాలను తెరుస్తున్నారు. ఎంత మంచి రీతిలో చదువుతారో, అంతగా సత్యయుగములో ఉన్నత పదవిని పొందుతారు. మరి చదువుకోవాలి. టీచర్ యొక్క పిల్లలు చాలా చురుకుగా ఉంటారు. కానీ, ఇంటిలోని గంగకు విలువ లేదు అని అంటారు కదా. బాబా చూసారు - మొత్తం నగరం యొక్క చెత్త అంతా గంగలో కలుస్తుంది, మరి దానిని పతిత-పావని అని అంటారా? మనుష్యుల బుద్ధి ఎలా అయిపోయిందో చూడండి. దేవీలను అలంకరించి పూజ మొదలైనవి చేసి మళ్ళీ ముంచేస్తారు. కొంతమంది ఆ విగ్రహాలను కాలితో కూడా ముంచేస్తారు. బెంగాల్ లో ఇంతకుముందు - ఎవరైనా ప్రాణం పోయే స్థితికి చేరుకుంటే, వారిని వెంటనే గంగా తీరానికి తీసుకువెళ్ళేవారు, అక్కడ నీటిలో ముంచి - హరి బోల్, హరి బోల్ అని అంటూ నోటిలో నీళ్ళు వేస్తూ ఉండేవారు, అలా ప్రాణాలు తీసేసేవారు, ఇది ఆశ్చర్యం కదా! ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధిలో ఎక్కడము-దిగడము గురించిన పూర్తి జ్ఞానం నంబరువారు పురుషార్థం అనుసారముగా ఉంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి ఏదైతే వినిపిస్తారో, అదే వినాలి మరియు సరైనది ఏమిటి అనేది నిర్ణయించుకోవాలి. సరైనదానినే స్మృతి

చేయాలి. అధర్మయుక్తమైన విషయాలను వినకూడదు, మాట్లాడకూడదు, చూడకూడదు.

2. చదువును మంచి రీతిలో చదువుకుని స్వయాన్ని రాజులకే రాజులుగా తయారుచేసుకోవాలి. ఈ పాత శరీరము మరియు పాత ప్రపంచములో స్వయం తాత్కాలికంగా ఉన్నట్లు భావించాలి.

వరదానము:- ఏకాగ్రతా శక్తి ద్వారా పరవశ స్థితిని పరివర్తన చేసే అధికారీ ఆత్మా భవ

బ్రాహ్మణులు అనగా అధికారి ఆత్మలు ఎప్పుడూ ఎవరికీ పరవశులు అవ్వలేరు. తమ బలహీన స్వభావ-సంస్కారాలకు కూడా వశమవ్వరు ఎందుకంటే స్వభావము అనగా స్వయము పట్ల మరియు సర్వుల పట్ల ఆత్మిక భావము ఉన్నట్లయితే బలహీన స్వభావానికి వశమవ్వలేరు మరియు అనాది-ఆది సంస్కారాల స్మృతితో బలహీన సంస్కారాలు కూడా సహజంగా పరివర్తన అవుతాయి. ఏకాగ్రతా శక్తి పరవశ స్థితిని పరివర్తన చేసి యజమానత్వపు స్థితి యొక్క సీటుపై సెట్ చేస్తుంది.

స్లోగన్:- క్రోధము జ్ఞానీ ఆత్మలకు మహాశత్రువు.